ప్రశ్న: హిందూత్వములోని త్రిత్వముయొక్క భావన క్రైస్తవ్యములోని త్రిత్వముయొక్క సిద్ధాంతముతో ఏ విధమైన భేదమును కలిగియున్నది?

జవాబు: హిందూత్వము ఒక త్రిత్వమును కలిగియున్నది - బ్రహ్మా, విష్ణు మరియు శివ. క్రైస్తవ్యముకూడా త్రిత్వమును కలిగియున్నది - తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ. వేర్వేరు పేరులు, భావన ఒకటే కదా? కాని అది సరికాదు. స్పష్టమైన పోలికలనుగూర్చి మనము తెలిసికొనవలసినప్పటికి, కొన్ని ముఖ్యమైన భేదములు కూడా ఉన్నవి. ఈ రెండు మతములలో ఒక్కొక్కదాని సిద్ధాంతములను చిత్రీకరిస్తూ ప్రారంభించెదము. క్రైస్తవ క్రొత్త నిబంధనలోని బోధలు అర్థవంతముగానుండుటకు అది క్రైస్తవులచేత వాడబడిన నమూనాయే క్రైస్తవ సిద్ధాంతమైన త్రిత్వము. ఈ నమూనా రెండు ప్రాథమిక సమాచారములను సామరస్యముగానుంచవలసిన అవసరముండెను. మొదటిది అద్వైతమును గురించిన ధృడమైన ప్రతిపాదన, దేవుడు ఒక్కడేనన్న నిజము. క్రైస్తవ్యము ముగ్గురు దేవుళ్ళున్నారని బోధించదు, కాని, యూదమతము లేక ఇస్లాంవలె, సరళమైన మరియు విభాగింపబడని దేవుడున్నాడని చెప్పుతుంది. అదేమనగా, ఆయనను ఒకరికంటె ఎక్కువైన అనేకమైన వారిగా చేయలేము లేక అనేక భాగములుగా విభాగించలేము. ఈ విశ్వమును సృష్టించి దానిని నిర్వహించు వ్యక్తిగతమైన దేవుడు ఆయనే. కాని రెండవదిగా, క్రొత్త నిబంధనలో, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు - ప్రతియొక్కరు " దేవుడుగా " పిలువబడుచున్నాడనే వాస్తవము కూడా ఉన్నది. కాబట్టి దేవుడు ఒక్కడే ఉన్నాడు. అయినను ఈ ముగ్గురిలో ప్రతియొక్కరు " దేవుడు "గా పిలువబడుచున్నాడు.

ఈ బైబిలు సమాచారమును ఒకచోట సమకూర్చు ఒక విధానమును కనుగొనుటకు, ఆదిమ సంఘములోని వేదాంతులు త్రిత్వము అనే భావనతో ముందుకు వచ్చిరి. దేవుడు ఒక్కడే ఉన్నాడని ప్రకటించి మరియు ఒకటే దైవ తత్వము ( "పదార్థము" లేక " సారము"- ఈ పదములు భావనలంత ముఖ్యము కాదు.) ఉన్నదని ఈ వాస్తవమును చెప్పిరి. తర్వాత వారు ఈ ఒక్క స్వభావము ముగ్గురు వేర్వేరు వ్యక్తుల ద్వారా వ్యక్తమవుతుందని తప్పని సరియగు విధిగా చేసారు, అదేమనగా, మూడు కేంద్రముల గుర్తింపు. ఈ విధంగా

వారు మనము రెండు వివిధ తరగతులను గమనించవలెనని బలవంతము చేసారు, ఒకటి దేవుని ఐక్యత వ్యక్తపరచడానికి, ఇంకొకటి ఈ వ్యక్తుల ముగ్గురు-తత్వాన్ని వ్యక్తపరచడానికి. వీటిని కలిపి చెప్పడం, ముగ్గురు దేవుళ్ళలో ఒక్క దేవుడున్నాడని లేక ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి ఉన్నాడని చెప్పడం హేతుబద్ధముగా పొంతనలేని మరియు బైబిలులోని సమాచారముతో ఏకీభవించకుండా కూడా చెప్పినట్లవుతుంది. క్రైస్తవ్యమునకు సరియైన నిర్వచనమేమనగా ముగ్గురు వ్యక్తులలో నిత్యంగా ఉండే దేవుడు ఒక్కడే ఉన్నాడు - ఎప్పటికి ముగ్గురు దేవుళ్ళు కారు.

మంచిది, ఎవరైనను ఈ వెబ్ పేజి చదువుట ద్వారా చాల సులభముగా చూడవచ్చును - హిందూత్వములోని విషయములు ఎప్పుడును సిదాసాదాగ ఉండవు. త్రితత్వముయొక్క ఒక సిద్ధాంతమున్నది; వాస్తవానికి, హిందూత్వములో వివిధ దశలలో త్రిత్వానికి సంబంధించిన అనేక విధములైన నమ్మకములున్నవి. అంతా మీరు ఎవరిని అడుగుతారో దానిమీద ఆధారపడి ఉంటుంది. ఒక ప్రత్యేకమైన సాంప్రదాయమునుండి వచ్చే ఒక ప్రత్యేకమైన వ్యక్తి ఆమె లేక అతడు హిందూ త్రిత్వాన్ని అర్థము చేసికొను పద్ధతియే సరియైనదని చెప్పవచ్చును, కాని క్రైస్తవ్యములోనున్నట్లు అధికారికంగా ఈ సిద్ధాంతమునకు రూపకల్పన లేదు.

హిందూత్వమును అర్థము చేసికొనే విధానములలో అత్యంత సామాన్యమైన విధానము వేదాంత/అద్వైత నమూనాలో కన్పిస్తుంది; సమకాలీన లోకమునకు హిందూ తత్త్వము తప్పకుండ ఎగుమతిచేయబడినందువలన, ఇది అన్నిటికంటె ఎక్కువ ప్రచారములోనున్న నమూనా. ఇది తరచుగా "త్రిమూర్తి" - "దేవునియొక్క మూడు రూపములు" అని పిలువబడుచున్నది. ఈ వ్యాఖ్యానములో, ఒక్కడే దేవుడున్నాడు, సర్వాంతర్యామియైన బ్రహ్మాన్ (ఒక్క క్షణము తర్వాత మీరు నిజంగా ఆందోళన చెందే పదముయొక్క చివరనున్న 'న్'ను గుర్తించండి)అని పిలువబడే వ్యక్తిగతముకాని వాస్తవము. బ్రహ్మా అన్ని మానవ భాషలు మరియు ఆలోచనల వివరణలకు అతీతుడు; వాస్తవమంతటి వెనుకనున్న అనంతమైన నిజమైన వాస్తవము. మన మనసులతో, శరీరములతో, ఆత్మలతో, లోకమును గూర్చి మరియు దేవుళ్ళను గూర్చి ఆలోచించేది ఏది వాస్తవానికి బ్రహ్మాన్ కాదు. (హిందూత్వములోని ఈ శాఖ, మన ఆత్మీయ

నెరవేర్పు మన ఆధ్యాత్మిక జీవితపు అంతర్భాగము ఆత్మన్ అయిన బ్రహ్మన్‌ను కనుగొనుట అని చెప్తుంది, కాని ఇది మన ప్రస్తుత చర్చకు సంబంధించినది కాదు.) త్రిమూర్తియొక్క ఈ కథనము, అపరిమిత వాస్తవమైన బ్రహ్మన్ ప్రత్యేకంగా ముగ్గురు దేవుళ్ళలో తన్నుతాను ప్రత్యక్ష పరచుకొనెను! సృష్టికర్తయైన బ్రహ్మా, సంరక్షకుడైన విష్ణువు మరియు నాశనకారియైన శివ. బ్రహ్మాయే (ఇప్పుడు 'న్' లేకపోవడం గమనించండి) ఈ భౌతిక విశ్వమును సృష్టించినాడు. హిందూత్వములోని వేరే రూపములలో చూపించినట్లు, చాల శకముల క్రితము విశ్వమును సృష్టించుట ద్వారా (హిందువులు ఈ సంఘట గతంలో అనేక బిలియన్ సంవత్సరాల క్రితం జరిగినదని అనుకొంటారు) అతడు ప్రజాపతి లేక ఈశ్వర పాత్రను నిర్వహిస్తాడు. విష్ణు పని విశ్వమును భద్రపర్చడము. ఆయన పని, భౌతికంగా ఈ విశ్వమును భరించడమే కనుక దానిలో అనుభవించు శక్తిగల జీవులు జీవితముయొక్క సరియైన మార్గమైన ధర్మమును పాటించునట్లు చేయడము. ధర్మానికి ఎవరు వ్యతిరేకముగా నడిచినా ఈ విశ్వములోని భౌతిక మరియు ఆధ్యాత్మిక శక్తి తగ్గిపోవును. ఈ తగ్గుదల పూర్తి అయినప్పుడు ( చాలమంది హిందువులు మనము దీనికి చాల దగ్గరలో ఉన్నామని చెప్పుదురు), సమస్తమును నాశనము చేయును. ఈ సమయములోగా, ఈ ముగ్గురు దేవుళ్ళు, వారి భక్తులకు పూజనీయమైన వస్తువులుగా పనిచేయుచూ అనేక ఇతర ముఖ్యమైన మతసంబంధమైన కార్యకలాపములను నిర్వహించుదురు. అనేక విధములుగా ఇంకా అసంఖ్యాకులైన హిందూ దేవుళ్ళు ఈ ముగ్గురినుండి వచ్చెదరు.

కాబట్టి ఇది త్రిమూర్తియొక్క ఒక ముఖ్యమైన హిందూ అవగాహన: వ్యక్తిగతముకాని బ్రహ్మన్ ముగ్గురు దేవుళ్ళైన బ్రహ్మా, విష్ణువు మరియు శివలలో ప్రత్యక్షపరచబడుట. మనము క్రైస్తవ్యములో దీనికి చాల స్పష్టమైన భిన్నత్వము చూడగలము: ముగ్గురు దేవుళ్ళలో ఒక వ్యక్తిగతముకాని దేవుడు, దీనికి వ్యతిరేకముగా ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తిగతమైన దేవుడు. కాని ఇది ఒక కథకు ఆరంభము మాత్రమే.

హిందూత్వమును ఎక్కువగా అర్థముచేసికొనిన ప్రజలకు - వ్యక్తిగతముకాని వేదాంత/అద్వైత స్కూలు, మతముయొక్క ఒక కథనము మాత్రమేననియు, చాలమంది హిందువులకు, దేవునియొక్క అత్యున్నత రూపము వాస్తవానికి

వ్యక్తిగతమైనదనియు తెలుసును - ఉదాహరణకు, శివను లేక విష్ణువు మరియు ఆయన అవతారములను (రామ లేక కృష్ణవంటివారు) వారి ఇష్టదైవముగా ఆరాధించే చాలమంది హిందువుల విషయములో ఇది నిజము. ఇంకను త్రిమూర్తియే ఉంటుంది, కాని అది ఎక్కువగా ఒకనియొక్క అత్యున్నత దేవుడు ముఖ్యమైన దేవునిగాను, మిగతా ఇద్దరు చివరికి ఆయననుండి వారి స్థానమును పొందే సహాయకులుగాను ఉండే కళాశాల ఏర్పాటువలెనుండును. అక్కడ ఒక్క బ్రహ్మన్‌గా ముగ్గురు దేవుళ్ళు ఉండే బదులు, వాస్తవానికి ముగ్గురిలో ఒక్కరైన ముగ్గురు దేవుళ్ళున్నారు. ఉదాహరణకు, విష్ణువు మరియు బ్రహ్మ వారిలో ఎవరు గొప్పవారు అని వాదించుకొన్న ప్రసిద్ధ పురాణమున్నది. వారు ఆ విధంగా వాదించుకొంటున్నప్పుడు, శివుని లింగము అనంతమైన రీతిలో క్రిందికి మరియు మీదికి విస్తరించుచు, ఈ విధంగా ఆ ఇద్దరి దేవుళ్ళకంటె ఎంత గొప్పవాడో వారికి చూపిస్తూ చివరికి వారు వారి మనుగడను అతనినిండే పొందిరని తెల్పెను. ఈ విధంగా, ఈ సందర్భములో, త్రిమూర్తి అంటె విష్ణువు, బ్రహ్మ మరియు శివ, నిజానికి శివ రూపంలోనున్న ఈ ముగ్గురే. అతని వివిధ రూపాలలోనున్న విష్ణువును వారి అత్యున్నత దైవంగా గుర్తించిన వారిచేత ఇదే విధంగా పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయబడును.

కాని ఇంతే కాదు; చాలమంది హిందువులు హిందూ దేవుళ్ళలో - దేవికి అతికీలకమైన ప్రాముఖ్యతనిస్తారు. ఆమె దేవతలకు అధికారాన్నిచ్చే శక్తి. అదే సమయములో, హిందూ భక్తి ఆచారములో బ్రహ్మయొక్క ప్రాముఖ్యత అంత గొప్పది కాదు, కాబట్టి దేవతలు ముఖ్యమైన సాంప్రదాయములో బహ్మయొక్క స్థానాన్ని తీసికొన్నారు. క్రమముగా పండితుడైన హెయిన్‌రిచ్ జిమ్మర్‌వంటి చాలమంది ప్రజలు ఈ రోజున నిజమైన హిందూ త్రిమూర్తి - విష్ణు, శివయొక్క విశిష్ట దేవతరైన దేవి అని నమ్ముతారు, ఉదాహరణకు, పార్వతి, లక్ష్మి, దుర్గ లేక కాళి. చాల హిందూ సాంప్రదాయములలో, దేవతయే ఆధిపత్యాన్ని వహించి ఉంటుంది. కావున మనము ముగ్గురు దేవుళ్ళ (వారిలో ఒకరు స్త్రీ) త్రిమూర్తిని కలిగియున్నాము. వారిలో ఒకరు మిగతా ఇద్దరికి మూలము. ప్రత్యేకమైన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. హిందూత్వము ఎప్పుడును సమమైన సిద్ధాంత విధానమువలె ఉండలేదు కాబట్టి ఇది ఇతర విషయములవలె చాల అస్థిరంగా ఉంటుంది. సంక్షిప్తముగా నమూనాలలో ఇవి కొన్ని:

క్రైస్తవ్యములో: ముగ్గురు వ్యక్తులలో (తండ్రి, కుమార పరిశుద్ధాత్మ) ఒక వ్యక్తిగత దేవుడు;
వేదాంత/అద్వైతము: వ్యక్తిగతముకాని బ్రహ్మన్ ముగ్గురు దేవుళ్ళుగా (బ్రహ్మ, విష్ణు, శివ) ప్రత్యక్షపరచుకొన్నాడు.
వ్యక్తిగత హిందువుకు: ముగ్గురు దేవుళ్ళు, వీరిలో ఒకరు మిగతా ఇద్దరికి మూలము. ఉదాహరణ, శివ తన్నుతాను బ్రహ్మ మరియు విష్ణువుగా ప్రత్యక్షపరచుకొనుట;
అనంతరము వచ్చిన వ్యక్తిగత హిందువుకు: ఇద్దరు దేవుళ్ళు మరియు ఒక దేవత; కొన్నిసార్లు ఈ దేవత శక్‌టైట్ స్కూళ్ళ ప్రకారము దేవుళ్ళకు ఆరంభముగా చూపబడినది. కాబట్టి, వీటిలో త్రిమూర్తియొక్క ఏ అవగాహన సరియైనది? ఈ విషయముపై ఒక ప్రాథమిక వ్యాఖ్యానమును చేయుదును. ఇది ఖచ్చితంగా వ్యక్తిగత ఎన్నికల విషయము కాదు. నాకు త్రిత్వముయొక్క ఈ ఆలోచన ఇష్టము, కావున ఇది తప్పకుండ సరియైనది అయి ఉండాలి, మీకు వేరేది ఇష్టము కాబట్టి అది తప్పకుండ సరయైనది అయి ఉండాలి. అది వాదమునకు లేక తర్కానికి సంబంధించినది మాత్రమే కాదు. ఈ విషయమును చెప్పుటలో మొదటి మెట్టేమనగా మనము తీర్మానించుటకు ఆధారమేమయి ఉంటుందని కనుగొనడం. ఇది దైవ ప్రకటనను గుర్తించుటకు తీసికొనివచ్చును. నేను ఏది నమ్మాలనుకుంటున్నానో అదికాదు విలువకలది, కాని దేవుడు నేను ఏది నమ్మాలని కోరుచున్నాడో అదే విలువైనది. క్రైస్తవులకు, ఆయన మరణము మరియు పునరుద్ధానములో తన దైవత్వాన్ని చూపించిన యేసు క్రీస్తు అనే వ్యక్తిలో దేవుడు తన్నుతాను ప్రత్యక్షపరచుకొన్నాడనే సత్యముతో ఈ త్రిత్వము అనే వాస్తవము ఆరంభమగుచున్నది.

గెర్హార్డ్ హోల్‌బెర్గ్.